ఎ.గిరిధర్	మధిర	నర్సంపేట
జి.నరేంద్ర	ఖమ్మం	ఖిలా వరంగల్
డి.ఆనంద్	కొల్లూరు	వరంగల్ జిల్లా కార్యాలయం
వి.ప్రభాకర్‌రావు	సత్తుపల్లి	వర్ధన్నపేట

మార్కెటింగ్ శాఖలో...

వరంగల్ వ్యవసాయం, జూలై 31: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా మార్కెటింగ్ శాఖలో ఇద్దరు డీఎంవోలకు, ఇద్దరు అకౌంటెంట్లకు, 10మంది గ్రేడ్-2 కార్యదర్శులకు స్థాన చనలం కలిగింది. ఈ మేరకు బుధవారం మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీభాయి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీల వివరాలిలా ఉన్నాయి.

ఇద్దరు డీఎంవోలు

మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న అనురాధను వరంగల్ డీఎంవో(డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్)గా బదిలీ చేశారు. అలాగే నల్గొండ డీఎంవోగా పనిచేస్తున్న ఎంఏ అలీంను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎంవోగా బదిలీ చేశారు.

ఇద్దరు అకౌంటెంట్లు

ఇద్దరు అకౌంటెంట్లకు స్థాన చలనం కలిగింది. గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న జి.సుకన్యను వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీ అయ్యారు. అదేవిధంగా వరంగల్ మార్కెట్‌లో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న రాజ్‌కుమార్‌ను గడ్డి అన్నారం మార్కెట్ కమిటీకి బదిలీ చేశారు.

10 మంది గ్రేడ్-2 కార్యదర్శులు..

ఖమ్మం మార్కెట్ గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న బి.బజరును ఎన్కనూర్ మార్కెట్‌కు, గడ్డిఅన్నారం మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న సి.వెంకటలక్ష్మిని వలిగొండ మార్కెట్‌కు బదిలీ చేశారు. పరిగి మార్కెట్ కమిటీలో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఆర్.సుదర్శన్‌రావును భువనగిరి మార్కెట్‌కు, భువనగిరి మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న డి.అజిత్‌రావును వరంగల్ మార్కెట్‌కు, హుజూర్‌నగర్ మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న డి.ప్రభాకర్‌ను హుస్నాబాద్ మార్కెట్‌కు, నిజామాబాద్ మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పని చేస్తున్న విజయ్‌కిషోర్‌ను పరిగి మార్కెట్‌కు, ఎన్కనూర్ మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస్‌రావును నూగూరు(చర్ల) మార్కెట్‌కు, వలిగొండ మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఎండి.వహీద్‌ను గడ్డిఅన్నారం మార్కెట్‌కు, హుస్నాబాద్ మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న వి.సృజన్‌బాబును ఖమ్మం మార్కెట్‌కు, నూగూరు(చర్ల) మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఎంఏ గనీని హుజూర్‌నగర్ మార్కెట్‌కు బదిలీ చేశారు.

బల్దియాలో బదిలీల పర్వం

▸ 4 ఏఈలు 26 మంది పీహెచ్ వర్కర్లకు స్థానచలనం

వరంగల్ కార్పొరేషన్, జూలై 31: గ్రేటర్ వరంగల్ పరిధిలో సాధారణ బదిలీలలో భాగంగా 4 గురు ఏఈలను 26 మంది పీహెచ్ (పబ్లిక్ హెల్త్) వర్కర్లను బదిలీ చేస్తూ బుధవారం బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉత్తర్వులు జారీ చేశారు. ఏఈలలో అరవింద, రమ్యకృష్ణ, రోజారాణి, రాజేశ్వరీలను వివిధ ప్రాంతాలకు బదిలీ చేశారు. అదే విధంగా 4వ తరగతి ఉద్యోగుల విభాగంలో 3 శానిటరీ జవాన్లు, 6 అటెండర్లు, 1 లైన్‌మెన్, 1 వాచ్‌మెన్, 2 పంప్‌ఆపరేటర్లు, 13 మంది పబ్లిక్ హెల్త్ (పీహెచ్) వర్కర్లులకు పరకాల మున్సిపాలిటీకి స్థానచలనం కలిగించారు. వీరిస్థానంలో ఇంకా ఎవరినీ భర్తీ చేయలేదు. అదే విధంగా ఇటీవల బల్దియా నుంచి బదిలీపై వెళుతున్న సీపీ వెంకన్న, అకౌంట్స్ అధికారి వెంకటేశ్వర్లు, ఈఈ బీఎల్ శ్రీనివాస్, డీఈలు సంజయ్, ఇర్షద్ జహాన్‌లకు బదిలీ ఆర్డర్లు అందించారు. బుధవారం బదిలీ ఐన సిబ్బంది ఒకటి, రెండు రోజుల్లో రిలీవ్ ఆర్డర్లను తీసుకుని బదిలీ స్థానాల్లో రిపోర్టు చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

ఎంజీఎం హెడ్ నర్సులు..

వరంగల్ మెడికల్, జూలై 31: ఎంజీఎం ఆస్పత్రిలో పని చేస్తున్న హెడ్ నర్సులు బదిలీపై ఆదిలాబాద్‌కు బదిలీ అయ్యారు. హెడ్ నర్సులు మల్టీజోన్ కావడంతో ఎక్కువ మంది ఆదిలాబాద్ రిమ్స్‌కు బదిలీ అయ్యారు. బుధవారం సాయంత్రం ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఆదిలాబాద్ నుంచి హెడ్ నర్సులు ఎంజీఎంకు బదిలీపై వచ్చారు. ఇప్పటికే ఎంజీఎంలో ప్రొఫెసర్ల నుంచి మొదలుకొని స్టాఫ్‌నర్సుల వరకు భారీ సంఖ్యలో బదిలీలు జరిగాయి. కాగా, ఆగస్టు ఒకటి నుంచి బదిలీలపై నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబరు 87ను బుధవారం విడుదల చేసింది.

తహసీల్దార్లకు స్థానచలనం

హనుమకొండ కలెక్టరేట్, జూలై31: హనుమకొండ జిల్లాలో పని చేస్తున్న పలువురు తహసీల్దార్‌లు, డిప్యూటీ తహసీల్దార్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం జిల్లాలో పని చేస్తున్న గౌరీశంకర్ బదిలీపై హనుమకొండ కలెక్టర్‌లో తహసీల్దార్‌గా నియామకం అయ్యారు. కలెక్టరేట్‌లో తహసీల్దార్‌గా పనిచేస్తున్న సురేష్ కమలాపూర్ తహసీల్దార్‌గా బదిలీ చేశారు. హనుమకొండ జిల్లాలో పనిచేస్తున్న ఐదుగురు డిప్యూటీ తహసీల్దార్‌లను, ముగ్గురు సీనియర్ అసిస్టెంట్‌లను పాలనాదృష్ట్యా బదిలీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.

డిగ్రీ కళాశాల అధ్యాపకుల బదిలీ

▸ ఉమ్మడి వరంగల్‌లో దాదాపు 200 స్థాన చలనం

కేయూ క్యాంపస్, జూలై 31: ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా దాదాపు 200 డిగ్రీ కళాశాల అధ్యాపకుల బదిలీ జరిగాయి. ప్రస్తుతం పనిచేస్తున్న కళాశాలల నుంచి బదిలీ పొందిన అధ్యాపకులందరూ బుధవారం రిలీవ్ ఆర్డర్లు పొందారు. అత్యధికంగా హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 51 మంది, పింగళి మహిళ డిగ్రీకళాశాల నుంచి 27 మంది, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 27 మంది, రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబాబాద్, వర్ధన్నపేట, తొర్రూరు, మర్రిపెడ బంగ్లా, ఏటూరునాగారం, ములుగు, పరకాల, జనగామ, ములుగు ప్రభుత్వ డిగ్రీకళాశాల నుంచి దాదాపు 200 మంది అధ్యాపకులు బదిలీ అయ్యారు. హనుమకొండ నుంచి ఎక్కువ మంది అధ్యాపకులు జమ్మికుంట, సిద్ధి పేట, గజ్వేల్, గోదావరిఖని, తొర్రూరు, మహబూబాబాద్, వర్ధన్నపేట కళాశాలకు బదిలీపై వెళ్లారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని చాలామంది అధ్యాపకులు పింగళి, కేడీసీ, రంగశాయిపేట, నర్సంపేట, పరకాల, ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీపై వచ్చారు. వీరంతా గురువారం కొత్తగా పోస్టింగ్ పొందిన కళాశాలల్లో జాయిన్ కానున్నారు. బదిలీలు పొందిన వారిలో మహబూబాబాద్, మర్రిపెడ బంగ్లా, జనగామ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు కూడా ఉన్నట్లు సమాచారం. ఇటీవల కాంట్రాక్టు అధ్యాపకులుగా ఉండి రెగ్యులరైన అధ్యాపకులకు బదిలీల్లో అవకాశం కల్పించలేదు.

ఆర్టీసీ కండక్టర్‌పై ప్రయాణికురాలి దాడి

▸ బానెట్‌పై కూర్చోవద్దన్నందుకు ఆగ్రహం

▸ ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



కండక్టర్ కమలాకర్‌రెడ్డిపై దాడిచేస్తున్న మహిళ, ఆమె కుమారుడు

ములుగు, జూలై 31: బానెట్‌పై కూర్చోవద్దన్నందుకు ఆగ్రహించిన ఓ మహిళ తన కుమారుడితో కలిసి ఆర్టీసీ కండక్టర్‌పై దాడిచేసింది. ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద బుధవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. కండక్టర్ సి.హెచ్.కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్-2 డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు (టీజీ03టీ 0459) హైదరాబాద్ నుంచి ఏటూరునాగారం వెళ్తున్న క్రమంలో హనుమకొండ జిల్లా ఆత్మకూరులో ఓ మహిళ ఎక్కింది. బస్సులో సుమారు 70మంది ప్రయాణికులు ఉండగా, సీట్లు లేకపోవడంతో డ్రైవర్ పక్కన ఉన్న బానెట్‌పై కూర్చుంది. అక్కడ కూర్చోవడం ప్రమాదకరమని, బస్సులోపలికి వెళ్లాలని డ్రైవర్ కార్తీక్, కండక్టర్ సీహెచ్.కమలాకర్ సదరు మహిళకు సూచించారు. దీంతో ఆగ్రహానికి గురైన ఆమె కండక్టర్‌ను దుర్భాషలాడింది. దీంతో బస్సును నిలిపిన డ్రైవర్, కండక్టర్ ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఆ మహిళను అక్కడే దించి బయల్దేరారు. అయితే తన కుమారుడితో కలిసి ద్విచక్రవాహనంపై బస్సును వెంబడించి ములుగు మండలం మల్లంపల్లి వద్ద ఆపారు. ఆ మహిళ కండక్టర్‌పై చెప్పులేపగా వెంట వచ్చిన ఆమె కుమారుడు చేయి చేసుకున్నాడు. ఈ దాడి దృశ్యాలను డ్రైవర్ తన సెల్‌ఫోన్‌లో రికార్డు చేశారు. అనంతరం ములుగుకు వచ్చి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్టీసీ కండక్టర్‌పై దాడిచేసిన ఘటనలో ప్రయాణికురాలు సుక్క లలిత, ఆమె కుమారుడు దినేష్‌పై ములుగు పోలీసులు కేసు నమోదు చేశారు. కండక్టర్ కమలాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై-2 రామకృష్ణ తెలిపారు. కండక్టర్‌పై దాడిచేసిన మహిళ స్వగ్రామం ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురమని తెలుస్తోంది.



బస్సు కండక్టర్ కమలాకర్


ఎత్తిపోతలు ఎలా?!

5వ పేజీ తరువాయి

నుంచి వంగాలపల్లి, మల్లక్కపల్లి, ధర్మారం వరకు మూడో లిఫ్టు పనులు పూర్తి చేయాల్సి ఉంది. వీటితో ఇంకా 3వేల ఎకరాలకు పైగా భూసేకరణ చేయాల్సి ఉంది. పైవీటన్నింటికీ మరో రూ.3,588కోట్ల నిధులు అవసరంగా అధికారులు గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవటంతో ఈ ఏడాది కూడా పూర్తిస్థాయిలో దేవాదుల ఎత్తిపోతలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

బడ్జెట్‌లో ప్రాధాన్యత ఏదీ?

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కీలకమైన ప్రాజెక్టుల్లో దేవాదుల మొదటిది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 5లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. అయితే 20ఏళ్లుగా ఏ ప్రభుత్వం కూడా ఆశించిన స్థాయిలో నిధులు కేటాయింపులు ఉండటం లేదు. దీంతో దేవాదుల ప్రాజెక్టు అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే రూ.13,911.88కోట్ల నిధులను ఖర్చు చేయగా, 2023లో ప్రాజెక్టు అంచనా బడ్జెట్‌ను రూ.17వేల కోట్లకు పెంచారు. కాగా, ఇంజనీర్లు పంపించిన నివేదికపై ఇటీవల భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో సమీక్ష నిర్వహించారు. నగర ప్రాంతంలో భూసేకరణతో పాటు మరికొన్ని పనులను మినహాయించి రూ.625కోట్లతో దేవాదుల మూడోదశ నీటిని ఎత్తిపోసేలా ప్రణాళిక రూపొందించారు. రూ.1,000కోట్ల లోపు బడ్జెట్‌తో పూర్తి అయ్యే ప్రాజెక్టులను గుర్తించి 2025 మార్చిలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని భావించినప్పటికీ బడ్జెట్‌లో నిధుల కేటాయింపులే లేకపోవటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. కేవలం రూ.78.04కోట్లు దేవాదుల ప్రాజెక్టు నిర్వహణ, ఇతర ఖర్చుల కోసం కేటాయింపులు చేసింది. అలాగే సమ్మక్క బ్యారేజీ కోసం రూ.30.05కోట్లు మంజూరు చేసింది. దీంతో దేవాదుల పనులకు ఈ ఏడాది కూడా నిధుల కొరత తప్పదనే చర్చ జరుగుతోంది. ఫలితంగా మూడో దశ దేవాదుల పనులు పూర్తి అయినప్పటికీ 6లక్షల ఎకరాలకు సాగునీరు అందించటం సాధ్యం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఒక్క ప్రాజెక్టుకు కూడా ప్రాధాన్యత ఇవ్వకపోవటంపై ఓరుగల్లు నేతల తీరుపై రైతుల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. పొరుగున ఉన్న ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు భారీగా ప్రాజెక్టులకు నిధులు కేటాయింపులు జరిగితే, ఉమ్మడి వరంగల్‌కు మాత్రం సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కొరత ఉండటంపై ఆందోళన వ్యక్తం అవుతోంది.





ఆధునిక సాగు పద్ధతులతో రైతులకు మేలు

వరంగల్ చాంబర్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి • మార్కెట్‌లో వ్యవసాయ పరికరాల ప్రదర్శన



సబ్సిడీపై పవర్ టిల్లర్ కొనుగోలు చేసిన రైతుకు బిల్లు అందిస్తున్న రవిందర్‌రెడ్డి, నిర్మల

వరంగల్ వ్యవసాయం, జూలై 31: వ్యవసాయ రంగంలో మ్యాన్ పవర్ తగ్గిన నేపథ్యంలో ఆధునిక సాగు పద్ధతుల ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశాలున్నాయని వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని మన అగ్రిటెక్‌లో లబ్ది అర్జున్ సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ పరికరాల ప్రదర్శన, రైతులకు సబ్సిడీపై విక్రయించగా, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా బొమ్మినేని రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. రవీందర్‌రెడ్డి, నిర్మలకు మన అగ్రిటెక్ సంస్థ నిర్వాహకుడు రమేష్ వ్యవసాయ సాగు విధానంలో ఆధునిక పరికరాల గురించి వివరించగా వాటిని పరిశీలించి రైతులకు మంచిగా పనికి వస్తాయని సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి, నిర్మల మాట్లాడుతూ.. వ్యవసాయం పట్ల ఆసక్తి తగ్గుతున్న యువతతో సాగు చేయించేందుకు కంపెనీలు ఆధునిక పరికరాలను రూపొందిస్తున్నాయన్నారు. పది మంది చేయాల్సిన పనిని ఒక యంత్రం గంటలో చేసే విధంగా రూపొందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏనుమాముల సీఐ పులి రమేష్, గ్రేడ్-2 కార్యదర్శి రామోజు రాము, మార్కెట్ అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బంజారా బాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలి

▸ సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పె ఏర్పాటు చేయాలి

▸ మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ డిమాండ్



మాట్లాడుతున్న ప్రొఫెసర్ సీతారాం నాయక్

హనుమకొండ, జులై 31, (ఆంధ్రజ్యోతి): బంజారా లంబాడీల భాషను రాజ్యంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రశాంత్ నగర్‌లోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో 12కోట్ల మంది బంజారాలు మాట్లాడే భాషకు తగిన గుర్తింపు లేదని విచారం వ్యక్తం చేశారు. భాషకు లిపి లేకబంజారాలు చరిత్రలో వెనుబడి పోయారని, వారి చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు గ్రంథస్థం కాలేక క్రమంగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. బంజారాల భాషకు లిపి లేకపోవడం వల్లనే బంజారాల విశిష్టత ప్రపంచానికి తెలియకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. మిగతా ప్రజల్లాగా కాకుండా బంజారాలు ఎక్కడ ఉన్నా ఒకే భాషను ఒకే రీతిన మాట్లాడుతారన్నారు. తక్కువ జనాభా వున్న ఇతర ప్రజల భాషకు తగిన గుర్తింపు ఉండీ.. బంజారా భాషకు లేకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా బంజారాల భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తగిన గుర్తింపు ఇవ్వాలని ఆయన కోరారు. బంజార లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ పండుగ ప్రాముఖ్యత కోల్పోయే పరిస్థితి ఉందని ప్రొఫెసర్ సీతారాం విచారం వ్యక్తం చేశారు. ఆర్థికభారం, అవగాహనలోపంతో తీజ్ పండుగ జరుపుకోలేని తండాలు ఎన్నో ఉన్నాయన్నారు. బంజారాల ఏకైన తీజ్ పండుగను కాంగ్రెస్ ప్రభుత్వమైనా గుర్తించి, తగిన ప్రాధాన్యత ఇచ్చి కాపాడాలని కోరారు.

తీజ్‌ను ట్యాంక్ బండ్‌లో నిమజ్జనానికి ప్రభుత్వం అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బంజరాల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని గత ప్రభుత్వంలో తాను మాట్లాడినందుకు రాజకీయంగా తనను భ్రష్టుపట్టించారని, గిరిజన హక్కుల గురించి ప్రశ్నించినందుకు తొక్కిపెట్టారన్నారు. బంజారాల ఆరాధ్యదైవమైన సంత్‌సేవాలాల్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

అంతేకాకుండా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా నిర్వహించాలన్నారు. తీజ్ నిమజ్జనం, బాషను 8వ షెడ్యూల్‌లో ఉంచడం, సంత్‌సేవాల్ విగ్రహం ట్యాంక్ బండ్‌పై పెట్టడపై అసెంబ్లీలో ఏకవ్యాక్త తీర్మానం చేయాలని సీతారాం నాయక్ డిమాండ్ చేశారు.

FARNAZ

గెలుపు గుర్రాల వేటలో కాంగ్రెస్


బైకని బాలరాజు యాదవ్‌ను సన్మానిస్తున్న గ్రామస్థులు

తరిగొప్పుల, జూలై 31: పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌పై ప్రభుత్వం కసరత్తు చేస్తున్న తరుణంలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నాయకులు యత్నిస్తున్నారు. ఇప్పటినుంచే గెలుపు గుర్రాల వేటలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు వగలబోయిన యాదగిరి బుధవారం అంకుషాపూర్ గ్రామంలో కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి సూచనలమేరకు సర్పంచ్ అభ్యర్థిగా బైకని బాలరాజు యాదవ్‌ను ఖరారు చేశారు. అనంతరం యాదగిరి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత రిజర్వేషన్లనే కొనసాగిస్తూ నోటిఫికేషన్ జారీ చేస్తోందనే ఉద్దేశంతో ముందస్తుగానే అభ్యర్థిని ఖరారు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దామెర లూక, కత్తుల శ్రీపాల్, నాగపూరి సదానందం గౌడ్, భిక్షపతి పాల్గొన్నారు.

తమ్మడపల్లి(జి)లో వనమహోత్సవం


గ్రామంలో మొక్క నాటుతున్న అధికారులు

జఫర్‌గడ్, జూలై 31 : వనమహోత్సవంలో భాగంగా బుధవారం ఇంచార్జీ తహసిల్దార్ హరిప్రసాద్ తమ్మడపల్లి(జి)లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానాటికీ చెట్లు అంతరించిపోవడం వల్ల పర్యావరణం దెబ్బ తింటోందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి అవి ఎదిగేలా పరిరక్షించాలన్నారు. మొక్కల పెంపకం, వాటి ఆవశ్యకతపై అందరూ చైతన్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రాజమౌళి, పంచాయతీ కార్యదర్శి హరీష్‌కుమార్, ఈజీఎస్ ఎఫ్ఏ మారెపల్లి ప్రభాకర్, ఎఎన్ఎం, ఆశ వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలి

పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి


లింగాలఘణపురంలో కేక్ కట్ చేస్తున్న కొమ్మూరి

లింగాలఘణపురం, జూలై31: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కంకణబద్ధులై ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం లింగాలఘణపురంలో జరిగిన కాంగ్రెస్ నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్‌చేశారు. అనంతరం మాట్లాడుతూ పోరెడ్డి మల్లారెడ్డిని ఆదర్శంగా తీసుకుని నాయకులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్మెట: డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం నర్మెట మండలకేంద్రంలో జరగగా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి పాల్గొని నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం మండలకేంద్రంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు గొట్టే వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా మండలకేంద్రానికి చెందిన బండి సిద్దులు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండడంతో రూ. 1 లక్ష ఎల్‌వోసీని అందించారు. కార్యక్రమంలో నాయకులు రాజబోయిన లక్ష్మీనారాయణ, గొల్లపల్లి కుమారస్వామి, చెవుల పరుశరాములు, ప్రజ్ఞాపురం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు ఝాన్సీరెడ్డి పరామర్శ

పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మార్గం లక్ష్మీనారాయణ తల్లి మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పరామర్శించారు. ఆమె వెంట హరిప్రసాద్, తిరుపతిరెడ్డి ఉన్నారు.



WANTED

★ Wanted Teacher & Telecallers Math's to teach up to 8th Class. Part Time/Full Time/Residential. Near KUC, HNK. Cont : 9849157076

AJW-188384

WANTED

★ School Syllabus చెప్పడానికి పార్ట్ టైం/ఫుల్ టైం ఫ్యాకల్టీ కావలెను. మంచి సాలరీ, Physice, Chemistry, Maths, Social Studies, Science, Telugu, English. సం.ప్ర॥ 7659099000

AJW-14259

WANTED

★ హాస్పిటల్‌లో పని చేయుటకు ఆయాలు కావలెను. 3షిఫ్ట్స్ కలవు. బేబీస్ లైఫ్ హాస్పిటల్ రోడ్ నెం.1, కాకాజీకాలనీ, హన్మకొండ. సం.ప్ర॥ 9989510003

AJW-188447

WANTED

★ హనుమకొండలో ప్రముఖ లోన్స్ ఆఫీస్ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సం.ప్ర॥ 9703913251

AJW-188382

WANTED

★ నోట్ సెంటర్ HNKలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్-1 మహిళ అభ్యర్థి కావలెను. 10th PASS ఆయి కనీసం 2సం॥ అనుభవం. సెక్యూరిటీ గార్డ్‌గా గుర్తింపు లేదా ఏదైనా సంస్థలో అర్హత పొందినవారు కావలెను. Email : syongo@gmail.com. Cont : 9948412093

AJW-199051

WANTED

★ Wanted Sales Executives for RUDRA SCIENTIFIC LAB INSTRUMENTS, Hanamkonda. Qlf : Degree/Diploma/ 10+2, Freshers or 1-2 Years Exp. Attractive Salary + Incentives. Contact : 6303671845, 9902945663. Email : rudrascientificlab@gmail.com

AJW-188383

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్ అర్జెంటుగా కావలెను. 8గం॥ - 12గం॥ల డ్యూటీలు కలవు. జీతం : 10000 - 13500. సం.ప్ర॥ 9000463426

AJW-188449

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, దట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడిపిటి

PLOTS FOR SALE

★ ఒగ్లాపూర్-తక్కలపహాడ్ 80ft మెయిన్‌రోడ్డుకు ఆనుకొని East ఫేస్‌తో 500 గజాల to 1500 గజాల వరకు స్థలం అమ్మబడును. గజం కేవలం 4500/- మాత్రమే. సం.ప్ర॥ 9281131001

AJW-3025

TO-LET

★ Dv. Centre ఘన్‌పూర్‌స్టేలో Stn.Road లో MedPlus పక్కన 3+3 గదులు G+1 అద్దె రెంటుకు ఇవ్వబడును. Bank, Finance, Govt., Pvt. ఆఫీసులు, Any ShowRoom, Medical Shope, ట్రేడ్స్ Etc., సం.ప్ర॥ 7702103341, 9653938599

AJW-5721

TO-LET

★ REC పెట్రోల్ పంప్ (తారా గార్డెన్ ఎదురుగా) మెయిన్ రోడ్‌లో 1780 చ॥అ॥ విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ మరియు 3000 చ॥అ॥ విస్తీర్ణములో గల వర్క్‌షాప్ పూర్తి కవరేజ్ షెడ్‌తో టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ షోరూంలకు, బ్యాంకులకు, వ్యాపార సంస్థలకు కిరాయకు ఇవ్వబడును. సం.ప్ర॥ 9704445770, 8897678810

AJW-188445

అంజనీ వాటర్ ప్రూఫింగ్

★ రూఫ్, స్లాబ్, టెర్రస్, సైడ్ గోడ, బాత్రూమ్, వాటర్ ట్యాంక్ లీకేజీలను అత్యాధునిక కెమికల్స్ టెక్నాలజీ ద్వారా అనుభవం గల టెక్నీషియన్స్‌తో 10 సం॥ గ్యారంటీతో అరికట్టబడును. ఫోన్.9391324850

AJH-434

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

3+2 స్కీం కలదు

మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చాలి

● సమీక్ష సమావేశంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ రూరల్, జూలై 31: జనగామను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా కోరారు. బుధవారం ఆయన కలెక్టరేట్‌లో డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణ సమన్వయ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థుల ట్రంకు పెట్టెలను వార్డెన్లు తనిఖీ చేయాలని, పాఠశాలలు, కళాశాలల వద్ద టోల్ ఫ్రీ నెంబర్ బోర్డులను ఏర్పాటు చేయాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాలను ఎవరైనా వినియోగించినట్లైతే వారి సమాచారాన్ని అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని, వారికి తగిన పారితోషికం ఇస్తామని ప్రకటించారు. ప్రధాన కూడళ్ల వద్ద టోల్ ఫ్రీ నెంబర్‌తో పాటు మాదకద్రవ్య రహిత స్టిక్కర్లను అంటించాలన్నారు. ప్రతీ నెల 10వ తేదీన యాంటీ డ్రగ్ ర్యాలీ నిర్వహించాలని, డ్రగ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉండాలని ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో డీఈవో రాము, వ్యవసాయ శాఖాధికారి వినోద్ కుమార్, డీఎంహెచ్‌వో హరీష్ రాజ్, ఎక్సైజ్ సీఐ ప్రభావతి, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రాంత విస్తరణకు చర్యలు..

లింగాలఘణపురం: జిల్లాలో పారిశ్రామిక ప్రాంతాలను మరింతగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా తెలిపారు. బుధవారం ఆయన లింగాలఘణపురం మండలం ఏనెబావి, మాణిక్యాపురం గ్రామాలలో క్లాం టెక్స్‌టైల్ పారిశ్రామిక సంస్థకు అప్రోచ్ రోడ్డు కోసం భూసేకరణ ప్రక్రియను ప్రారంభించారు. 3 ఎకరాల స్థలం అవసరం ఉండగా నిర్వాసితులతో మాట్లాడారు. ఇందుకు నిర్వాసితులు సమ్మతించినప్పటికీ తమ భూములకు ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ధర చెల్లించాలని కోరారు. కలెక్టర్ వెంట ఆర్డీవో కొమురయ్య, తహసిల్దార్ వినయలత, ఆర్ఐ కిషోర్ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడి కేంద్రంలో తనిఖీలు..

లింగాలఘణపురం మండలం మాణిక్యాపురం అంగన్‌వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. హాజరుపట్టికతో పాటుగా స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. అనంతరం చిన్నారులకు, గర్భిణీలకు బాలింతలకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూడాలని సూచించారు. తక్కువ ఎదుగుదల గల చిన్నారులపై దృష్టి కేంద్రీకరించి అవసరమైన పోషకాహారాన్ని అందించాలన్నారు. నాణ్యమైన భోజనం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దన్నారు. పరిసరాలను కచ్చితంగా పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తపడాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, తహసిల్దార్ వినయలత పాల్గొన్నారు. కాగా, నేలపోగుల అంగన్‌వాడి కేంద్రాన్ని జిల్లా సంక్షేమాధికారి జయంతి, మండల ప్రత్యేకాధికారి కేఆర్‌లత తనిఖీ చేసి చిన్నారుల ఎత్తుకుతగిన బరువును పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు.

పల్లెల్లో పౌరహక్కుల దినోత్సవాలు

● కులం పేరుతో దూషిస్తే చర్యలు తప్పవన్న అధికారులు



ఘన్‌పూర్ ఎస్సీకాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 31: డివిజన్ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బుధవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో కుక్కల, కోతుల బెడద ఎక్కువగా ఉందని అన్నారు. ఘన్‌పూర్ జీపీకి ఎదురుగా ఉన్న వైన్స్‌షాపులతో మహిళలు, విద్యార్థినులు ఇబ్బందిపడుతున్నారని, మందుబాబులు గల్లీలోనే మూత్ర విసర్జన చేస్తున్నారని సమస్యను పరిష్కరించాలని కోరారు. 16వ వార్డులో డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, వరదనీరు ఇళ్ల మధ్య నిలువడంతో గృహ వాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిపై అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కులం, మతం పేరుతో ఎవరైనా వ్యక్తిగతంగా దూషించినా, ఇబ్బందులకు గురి చేసినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్, సీఐ ముస్కు రాజు, ఈవో సత్యనారాయణ, ఆర్ఐ రవీందర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరుప్పుల: రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ హస్సేన్ అన్నారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కామారెడ్డిగూడెంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఉండాలని, పౌర హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్, ఆర్ఐలు రాజు, ఆంధ్రయ్య, కానిస్టేబుల్ యాకూబ్, సిబ్బంది పాల్గొన్నారు.

జఫర్‌గడ్: మండలంలోని తమ్మడపల్లి(జి)లో పౌర హక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ తహసిల్దార్ హరిప్రసాద్, ఏఎస్ఐ రాజమౌళి మాట్లాడుతూ ప్రతీ పౌరుడు సమాజంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. హక్కులు, విధులు, బాధ్యతల గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇతరుల హక్కులకు ఎవరూ భంగం కల్గించరాదన్నారు. సమాజ ప్రగతిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూరు గ్రామంలో బుధవారం తహసీల్దార్ విశాలాక్షి ఆధ్వర్యంలో దళిత కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల కోసం కొన్ని ప్రత్యేక హక్కులను కల్పించాయని, ప్రజలు వాటిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. దళితుల పట్ల వివక్ష చూపటం, దుర్భాషలాడటం, దాడులు చేయటం నేరమన్నారు. వివక్ష లేకుండా అంతా కలిసిమెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ శ్రీనివాస్‌రావు, పంచాయతీ కార్యదర్శి రూపచైతన్య, వివిధ శాఖల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుల అరెస్టు

జనగామ రూరల్, జూలై 31: గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం ఆరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని జనగామ సీఐ రఘుపతి రెడ్డి తెలిపారు. జనగామ నెహ్రూ పార్కు వద్ద జిల్లా కేంద్రానికి చెందిన నోముల మనోత్ర, వేముల అక్షిత్ అనే ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తుండగా పట్టుకున్నామని, వారి వద్ద ఉన్న రూ. 2వేల విలువ గల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని, దేవరాయ అనిల్ అనే మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని సీఐ తెలిపారు.

బాధిత కుటుంబాలకు చేయూత

పాలకుర్తి, జూలై 31: మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన గూడ జయలక్ష్మీ ఇటీవల మృతి చెందగా అదే గ్రామానికి చెందిన ముస్లింలు అబ్బాస్‌అలీ, అబ్బాస్, మహిపాషా, అఫ్జల్, చిన్న అబ్బాస్ అలీ క్వింటా బియ్యం అందచేశారు. అదే విధంగా ఈరవెన్ను గ్రామానికి చెందిన జివ్వాజీ సోమనర్సయ్య మృతి చెందగా ఆ కుటుంబానికి ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యుడు బిర్రు సోమేశ్వర్ 50 కిలోల బియ్యం అందించారు.

వేలం ఆదాయం రూ.30 వేలు

పాలకుర్తి, జూలై 31: శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పాత ఇనుమును వేలం వేయగా రూ. 30.185 ఆదాయం సమకూరిందని ఈవో లక్ష్మీప్రసన్న తెలిపారు. బుధవారం పాత ఇనుప సామానుతో పాటు ఇతర స్క్రాప్ వస్తువులను వేలం వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేలం పాటలో పాలకుర్తి మండలం దుబ్బతండాకు చెందిన బానోతు రాములు కొనుగోలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో కొడ్వటూరు ఆలయ ఈవో వంశీ, ఆలయ సిబ్బంది, అర్చకులు డీవీఆర్ శర్మ, అనిల్ ఉన్నారు.

'సెక్యూరిటీ గార్డు కావాలి'

జఫర్‌గడ్, జూలై 31: జఫర్‌గడ్ ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన సెక్యూరిటీ గార్డు (నైట్ వాచ్‌వుమెన్)గా పనిచేసేందుకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు స్పెషల్ ఆఫీసర్ స్వప్న తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు ఏదైనా సెక్యూరిటీ ఏజెన్సీ నుంచి పని చేసిన అనుభవం ఉండాలన్నారు. నెలకు రూ.8,710ల వేతనం ఉంటుందని, మహిళా అభ్యర్థులు ఆగస్టు 4వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హత కల్గిన ఒంటరి మహిళలు సైతం దరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె సూచించారు.

'ఆదర్శ' ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి

టీజీఎంఎస్‌టీఏ జిల్లా అధికార ప్రతినిధి గణేష్

జఫర్‌గడ్, జూలై 31 : ఆదర్శ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ చేపట్టాలని మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ (టీజీఎంఎస్‌టీఏ) జిల్లా అధికార ప్రతినిధి కందగట్ల గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల్లో 11 ఏళ్లగా బదిలీలు పదోన్నతులు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ విషయంలో కొన్నేళ్లుగా నిరసనలు చేపడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి తక్షణమే బదిలీలు చేపట్టాలని, కారుణ్య నియామకాలు, మరణించిన కుటుంబానికి సీపీఎస్ రిటైర్మెంట్ కమ్ డెత్ గ్రాడ్యూటీ అండ్ పెన్షన్ ఇవ్వాలని, హెల్త్ కార్డులు అందించాలని, పీజీటీలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన కోరారు.

'చర్చిని కూల్చివేయడం దుర్మార్గమైన చర్య'

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 31: ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు నమిలిగొండలో చర్చిని కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు కనకం గణేష్ మండిపడ్డారు. బుధవారం వారు మాట్లాడుతూ గ్రామసభలో చర్చి నిర్మాణానికి స్థలాన్ని కేటాయించినప్పటికీ కూల్చడం సరికాదన్నారు. క్రిస్టియన్ల మత విశ్వాసాన్ని దెబ్బతీసేలా క్రూరచర్యలకు పాల్పడడం అవివేకమన్నారు. అదే సర్వే నెంబర్‌లో ప్రైవేట్ వ్యక్తులకు ఉచితంగా భూములు కట్టబెట్టిన రెవెన్యూ అధికారులకు చర్చికి కేటాయించిన భూమి మాత్రమే కనిపించడం దురదృష్టకరమన్నారు. క్రైస్తవులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఆ స్థలాన్ని చర్చికి కేటాయించి నష్ట పరిహారం చెల్లించే వరకు క్రిస్టియన్ల పక్షాన నిలబడుతామని, అవసరమైతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, గుండె మల్లేషం, గాదె రాజు, పాస్టర్లు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి



జనగామ డిపో ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

జనగామ రూరల్, జూలై 31: విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు జనగామ ఆర్టీసీ డిపో ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. అనంతరం డిపో మేనేజర్ ఎస్ స్వాతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డడిగె సందీప్ మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్రారంభమై రెండున్నర నెలలు గడుస్తున్నా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించకపోవడం దారుణమని మండిపడ్డారు. ఉచిత బస్సు ప్రయాణంతో విద్యార్థులు ఫుట్‌పాత్ మీద నిలబడి ప్రయాణం చేస్తున్నారని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత యేడాది లాగానే అన్ని గ్రామాలకు బస్సులను నడిపించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లవ కుమార్, రమేష్, విగ్నేష్, మోహన్, ఆర్య, రాజేష్, శ్రీనాథ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి


ఆర్డీవోకు వినతిప్రతం అందజేస్తున్న సీపీఎం నాయకులు

జనగామ రూరల్, జూలై 31: అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఎం నాయకులు బుధవారం జనగామ ఆర్డీవో వెంకన్న, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా సీపీఎం నాయకుడు విజేందర్ మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్లలోని ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గుడిసెలను పోలీసులు తొలగించకూడదని జనగామ ఏసీపీ పార్థసారథిని కోరమని తెలిపారు.

టీచర్లకు నేషనల్ 'అచీవ్‌మెంట్'పై శిక్షణ

రఘునాథపల్లి, జూలై 31: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై బుధవారం ఒక రోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.ఉపేంద్రం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడానికి నవంబర్ నెలలో నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే జాతీయ స్థాయి పరీక్షకు విద్యార్థులను సమాయత్తం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. జాతీయ స్థాయి పరీక్షలో మన విద్యార్థులు మోడల్ ప్రశ్నాపత్రాల ద్వారా అసమాన ప్రతిభ కనబర్చేటట్లు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సబ్జెక్ట్ ఆర్పీలు రవిందర్ రెడ్డి, రవిందర్, సీఆర్పీ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వసతులు కల్పించాలి

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అర్జున్

జఫర్‌గడ్, జూలై 31: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు తగు సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను గుర్తించేందుకు గాను సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం సంఘం ప్రతినిధులు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌ను సందర్శించి వసతి సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కార్యదర్శి అర్జున్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు రెండు జతల దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు నాణ్యతగా మధ్యాహ్న భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ .జిల్లా అధ్యక్ష కార్యదర్శులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. విద్యారంగ, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం సాగిస్తామన్నారు.

హైదరాబాద్‌కు తరలిన పద్మశాలీలు

చిలుపూర్, జూలై 31: హైదరాబాద్‌లో పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీ తరపున అధ్యక్షుడిగా నామినేషన్ వేస్తున్న బుర్ర మల్లేషంనకు మద్దతుగా మండలంలోని చిన్నపెండ్యాల, మల్కాపూర్, రాజవరం, కృష్ణాజీగూడెం, పల్లగుట్ట తదితర గ్రామాల నుంచి బుధవారం పెద్దసంఖ్యలో సంఘం ప్రతినిధులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నియోజకవర్గ నాయకుడు రాజన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలీలకు తగిన గుర్తింపునివ్వడంతో పాటు, డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రత్యేక కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పేరాల రాజమౌళి, మంద రాజమౌళి, న్యాలపోగుల రఘునాథ్, పేరాల కుమారస్వామి, రాజన్‌బాబు, మంద రాజు, యుగంధర్, రాంబాబు, నారాయణ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతకు సన్మానం

చిలుపూర్, జూలై 31: మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు కనకం కొమురెల్లిని రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి ఘనంగా సన్మానించారు. బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన డాక్టర్ సి. నారాయణ రెడ్డి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన చిన్నారెడ్డి వివిధ సేవా కార్యక్రమాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన కనకం కొమురెల్లిని కార్యక్రమ నిర్వహకురాలు ఆమని సమక్షంలో సన్మానించారు. ఈ సందర్భంగా కొమురెల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని కోరినట్లు పేర్కొన్నారు.

ఇంకా లభ్యం కాని తేజశ్రీ ఆచూకీ

జనగామ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): అయోధ్య సరయూ నదిలో గల్లంతైన జనగామకు చెందిన యువతి తాళ్లపల్లి తేజశ్రీ ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. సోమవారం ఉదయం అయోధ్యలోని సరయూ నది ఒడ్డున లక్ష్మణ కిలా ఘాట్‌లో కుటుంబ సభ్యులతో నదీస్నానం చేస్తున్న తేజశ్రీ గల్లంతైన విషయం తెలిసిందే. పైనుంచి ఒక్కసారిగా వరద రావడంతో తేజశ్రీతో పాటు మరో నలుగురు నీటిలో కొట్టుకొనిపోయారు. రెస్క్యూ సిబ్బంది నలుగురిని రక్షించగా తేజశ్రీని కాపాడలేకపోయారు. కాగా.. సోమవారం ఉదయం గల్లంతైన తేజశ్రీ ఆచూకీ బుధవారం రాత్రి వరకు కూడా లభ్యం కాలేదు. రెండున్నర రోజులుగా రెస్క్యూ టీమ్ తేజశ్రీ జాడకోసం వెతుకుతోంది. దీంతో తేజశ్రీ కుటుంబ సభ్యులు అయోధ్యలోనే ఉండి పోయారు. కూతురు ఎప్పటికైనా ప్రాణాలతో తిరిగి వస్తుం దనే ఆశతో అక్కడే ఎదురుచూస్తున్నారు.

గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

పాలకుర్తి, జూలై 31 : మండలంలోని గూడూరులో గల గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలల్లో 5, 6, 7, 9 తరగతులతో పాటు ఇంటర్మీడీయట్ ప్రథమ సం వత్సరం ఎంపీసీ, బైపీసీలో ప్రవేశాల కోసం ఈనెల 2న స్పాట్ అడ్మిషన్లను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సి.రేణుక తెలిపారు. బుధవారం ఆమె పాలకుర్తిలో మాట్లాడుతూ గిరిజన బాలికల గురుకుల పాఠశాల అప్‌గ్రేడ్ కావడంతో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీలో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు, అదే విధంగా పాఠశాలలో 5, 6, 7, 9 తరగతుల్లో చేరేందుకు గిరిజన విద్యార్థుల నుంచి స్పాట్ అడ్మిషన్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 2న అడ్మిషన్ల కోసం విద్యార్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీని తీసుకొని రావాలని తెలిపారు. వివరాల కోసం 8333925355 - 7013694662 నెంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పని చేయాలి

నాబార్డ్ ఏజీఎం ఎల్.చంద్రశేఖర్

జఫర్‌గడ్, జూలై 31 : రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఉత్పత్తి దారుల సంఘాలు పని చేయాలని నాబార్డ్ ఏజీఎం ఎల్.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం హిమ్మత్‌నగర్‌లో జరిగిన రైతు ఉత్పత్తిదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు వివిధ పంటల సాగులో అధిక దిగుబడులు సాధించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పంటల ఉత్పత్తిలో యంత్రాల వినియోగం పెరిగిపోయిందన్నారు. దిగుబడుల సాధన, కూలీల కొరతను అధిగమించేందుకు నేటి రైతులు యంత్రాలను ఉపయోగిస్తున్నారన్నారు. పురుగుల మందుల పిచికారీలో పలు చోట్ల డ్రోన్లను సైతం వాడుతున్నారన్నారు. రైతుల ప్రయోజనం కోసం సంఘాలు సమర్థవంతంగా కృషి చేయాలన్నారు. డ్రోన్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర లభించేలా చూడాలని ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులకు ఆయన సూచించారు. సమావేశంలో స్పందన సర్వీసెస్ సెక్రటరీ చొప్పరి సోమయ్య, ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్లు సతీష్, లింగయ్య, రమేశ్, నాగరాజు, సీఈవో రజిత, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

దేవరుప్పుల, జూలై 31: మండలకేంద్రంలోని వాగులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. దేవరుప్పులకు చెందిన జోగు శ్రీకాంత్, కాసాని లింగుస్వామి తమ ట్రాక్టర్లలో వాగునుంచి ఇసుకను తరలిస్తుండగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంగన్‌వాడి కేంద్రాల్లో తనిఖీలు

బచ్చన్నపేట, జూలై 31: ప్రతీ బుధవారం అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీల్లో భాగంగా పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లోని కేంద్రాలను తనిఖీ చేశారు. గత వారం రోజులుగా బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అందించిన పౌష్టికాహార వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులను తూకం వేసి చూశారు. గుడ్ల పరిమాణాన్ని పరిశీలించారు.

ఆపరేషన్ ముస్కాన్‌తో చిన్నారులకు విముక్తి

● జనగామ ఎస్సై తిరుపతి


చిన్నారులతో అపరేషన్ ముస్కాన్ టీం సభ్యులు

జనగామ రూరల్, జూలై 31: బాల కార్మికులుగా పనిచేస్తున్న చిన్నారులకు విముక్తి కల్పించేందుకు ప్రభుత్వం అపరేషన్ ముస్కాన్ పేరుతో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసిందని జనగామ ఎస్సై తిరుపతి అన్నారు. టీం సభ్యులు జిల్లా కేంద్రంలోని చదువు మానేసిన చిన్నారులను, బాల కార్మికులను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బెంచ్ ముందు బుధవారం హాజరుపర్చారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి మాట్లాడుతూ బడిబాట పట్టాల్సిన చిన్నారులు చదవుకు దూరమై బాల కార్మికులుగా మారుతున్నారన్నారు. మెత్తం 30 మంది చిన్నారులను రక్షించామన్నారు. 24 మంది వలస కూలీల పిల్లలను పాఠశాలలో చేర్పించామని, ఆరుగురిని సీడబ్ల్యూసీ ముందు ప్రవేశపెట్టి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీం సభ్యులు కుమారస్వామి, విద్యలక్ష్మి, హిదయత్ ఆలీ, బాలాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.